


గండికోట రాజసం
ఘనమైన వారసత్వం


జమ్మలమడుగు వైఎస్సార్ జిల్లాలోని పట్టణం. ఇది పెన్నానది ఒడ్డున ఉంది. జిల్లా కేంద్రం కడపకు 70 కిలోమీటర్ల దూరంలో.. పసిడిపురిగా ప్రసిద్ధి చెందిన ప్రొద్దుటూరుకు కేవలం 20 కిలోమీటర్ల దూరంలో ఉంది. జమ్మలమడుగు మరో ప్రత్యేక ఏమిటంటే.. ఉమ్మడి కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల కూడలి ప్రాంతం ఇది. అందువల్ల మూడు జిల్లాల సంస్కృతి, సంప్రదాయాల సమ్మేళన ప్రాంతం. ఈ ఊరు నాపరాతి గనులకు నిలయం కూడా. మనం ఇప్పుడు పిలుచుకుంటున్న జమ్మలమడుగుకు ఈ పేరు ఒక్కసారిగా రాలేదు.



- బాంబుల గడ్డగా పేరు
- ప్రపంచ ప్రసిద్ధిగాంచిన గ్యాండ్ కెన్యాన్ గండికోట లోయ
- దేవ కన్యలు నడయాడిన కన్యతీర్థం

జమ్మలమడుగు: పట్టణానికి తలమానికంగా పడమర పెన్నానది ఉంది. పెన్నానదిపై మైలవరం జలాశయం నిర్మించకముందు నది ప్రవాహం ఉధృతంగా ఉండేది. నాపరాతి గనుల కోసం తవ్విన గుంతల్లో నీరు నిల్వ ఉండడం వల్ల పెన్నా పరివాహమంతా ఎక్కడ చూసినా జంబు కనిపించేది. ఆ తర్వాత గ్రామీణ ప్రాంతాల ప్రజలకు జంబుల మడుగును జంమడకగా పిలిచేవారు. రానురాను జమ్మలమడుగుగా స్థిరపడింది.

▸▸ పురాతన ఆలయాలకు నెలవు



అతి పురాతన ఆలయాలతో పాటు వేయి సంవత్సరాల చరిత్ర కలిగిన గండికోట ఈ ప్రాంతంలో ఉంది. గండికోట వద్ద పెన్నమ్మ వయలు తిరుగుతూ చూపరులను ఆకట్టుకుంటోంది. గండికోట పంచాయతీ పరిధిలో అగస్త్యేశ్వరుడు కన్యతీర్థం వరకు వచ్చి త్రిపుర సుందరి సుందరేశ్వరులకు పూజలను చేసేవారని ప్రసిద్ధి. ఇక్కడ ఉన్న కోనేరులో దేవ కన్యలు వచ్చి స్నానాలు చేస్తుండటంతో కన్యతీర్థం అనే పేరు వచ్చిందని చరిత్ర చెబుతుంది.

▸▸ ఫ్యాక్షన్‌కు ఆజ్యం



జమ్మలమడుగులో మొదటి తరం నాయకులు ప్రశాంతమైన వాతావరణం కల్పించి ప్రజల కష్టా సుఖాలను పంచుకున్నారు. అయితే 1983 నుంచి జమ్మమడుగు ప్రాంత నాయకులు తమ పంథాను మార్చుకుని ఫ్యాక్షన్‌కు ఆజ్యం పోశారు. నియోజకవర్గంలో కొండాపురం మండలంలోని పలు గ్రామాలు ఫ్యాక్షన్ గ్రామాలుగా ముద్రపడ్డాయి. జమ్మలమడుగులో తయారు చేసిన బాంబులు సమైక్యాంధ్రప్రదేశ్‌లోని హైదరాబాద్ పాతబస్తీలో పేలాయి.

▸▸ మొదటి ఎమ్మెల్యే కుండా రామయ్య



కుండా రామయ్య

మద్రాసు రాష్ట్రంలో జమ్మలమడుగు నుంచి చివరి ఎమ్మెల్యేగా చేనేత కార్మిక కుటుంబానికి చెందిన కుండా రామయ్య ఉన్నారు. అలాగే 1952, 55లో తెలుగు రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటి ఎమ్మెల్యే ఈయనే. 1962లో తాతిరెడ్డి నరసింహారెడ్డి, 1967లో స్వతంత్ర అభ్యర్థిగా కుండా రామయ్య ఎమ్మెల్యేగా గెలిచారు. 1972లో తాతిరెడ్డి నరసింహారెడ్డి, 1978లో సీఎం రామనాథ్‌రెడ్డి, 1983, 85, 1992లో పొన్నపురెడ్డి శివారెడ్డి టీడీపీ తరఫున గెలిచారు. 1994,1999లో టీడీపీ అభ్యర్థి పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారు. 2004, 2009, 2014లో జరిగిన ఎన్నికల్లో మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డి కాంగ్రెస్, వైఎస్సార్‌సీపీ తరఫున పోటీ చేసి గెలుపొందారు. 2019లో మూలె సుధీర్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ నుంచి పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందారు.

నియోజకవర్గాన్ని శాసిస్తున్న మూడు గ్రామాలు

జమ్మలమడుగు నియోజకవర్గం చేనేతకు కూడా ప్రసిద్ధే. ఇక్కడ తయారు చేసిన చీరలకు మంచి డిమాండ్ ఉంది. జమ్మలమడుగు, మోరగుడి, దొమ్మరనంద్యాల, వేపరాల, మైలవరం ప్రాంతాలతోపాటు ముద్దనూరు మండలంలోని ఉప్పలూరు, యామవరం, కొండాపురం మండలంలోని దత్తాపురం, బుక్కపట్నం ప్రాంతాల్లో అత్యధికంగా చేనేత కార్మికులు ఉన్నారు. నియోజకవర్గంలో మోరగుడి, దొమ్మరనంద్యాల, వేపరాల గ్రామాలు మేజర్ పంచాయతీలు. అసెంబ్లీ ఎన్నికల్లో ఈ మూడు గ్రామాలు అభ్యర్థుల గెలుపోటములను నిర్దేశిస్తాయి.

▸▸ కమ్యూనిస్టుల కంచుకోట



ఎద్దుల ఈశ్వర్‌రెడ్డి

జమ్మలమడుగు సమీప గ్రామమైన పెద్దపసుపుల ఒకప్పుడు కమ్యూనిస్టులకు కంచుకోట. మాజీ ఎంపీ ఎద్దుల ఈశ్వర్‌రెడ్డి ఈ ప్రాంతానికి చెందిన వారే. పెన్నానది పక్కనే ప్రవహిస్తున్నా.. ఈ ప్రాంతాన్ని కరువు కాటకాలు వెంటాడాయి. కరువుతో అల్లాడుతున్న ఈ ప్రాంత వాసులకు గంజి కేంద్రాలు ఏర్పాటు చేసి ఆదుకున్నారు ఈశ్వర్‌రెడ్డి. అందుకే ఆయనను పార్లమెంటు సభ్యుడిగా, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీగా పెద్దల సభకు పంపి రుణం తీర్చుకున్నారు ఈ ప్రాంత వాసులు.



▲ మైలవరం డ్యాం

ప్రత్యేకతలు

✔ జిల్లాలో రెండు మున్సిపాలిటీలు ఉన్న ఏకైన నియోజకవర్గం జమ్మలమడుగు. జమ్మలమడుగు, ఎర్రగుంట్లలు పంచాయతీ నుంచి అప్‌గ్రేడ్ అయి మున్సిపాలిటీలుగా మారాయి.

✔ రాష్ట్రంలో రెండు ప్రాజెక్టులు కలిగిన నియోజకవర్గం జమ్మలమడుగు. పెన్నానది, చిత్రావతి నదులు కలిసి గండికోట పెన్నానది వద్ద గండికోట ప్రాజెక్టును దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నిర్మించారు. ఇదే పెన్నానదిపై మైలవరం జలాశయం ఉంది.

✔ క్యాంబెల్ వైద్యశాల 1896లో ఏర్పాటు చేసి రాయలసీమలో ప్రసిద్ధిగాంచింది. ఈ ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవడం కోసం గతంలో కర్నూల్, కడప, అనంతపురం ప్రాంతాల నుంచి ఎక్కువ సంఖ్యలో రోగులు వచ్చేవారు. సేవా దృక్పదంతో ఏర్పాటు చేసిన క్యాంబెల్ ఆస్పత్రి నేడు నర్సింగ్ కాలేజీతో పాటు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా మారింది. ఇదే ఆస్పత్రిలో 1972లో ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వైద్యుడిగా సేవలు అందించారు. ప్రజా వైద్యుడిగా రాజశేఖర్‌రెడ్డి కీర్తి ప్రతిష్టలు అందుకున్నారు. ఇక్కడే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పురుడుపోసుకోవడం గమనార్హం.

2019-2023 వరకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందించిన లబ్ధి

పథకాలు	లబ్ధిదారులు	మొత్తం(కోట్లు)
అమ్మ ఒడి	31390	136.06
వసతి దీవెన	20,323	23.54
రైతు భరోసా	40,402	202.66
సున్నావడ్డీ పంట రుణాలు	17,817	4.82
ఉచిత పంట బీమా	11,800	81.87
ఇన్‌పుట్ సబ్సిడీ	31,800	67.21
వైఎస్సార్ చేయూత	17,322	93.01
వైఎస్సార్ ఆసరా	39,764	118.49
వైఎస్సార్ బీమా	707	11.35
కాపునేస్తం	851	2.90
నేతన్న నేస్తం	5,156	47.05
జగనన్న చేదోడు	3,037	6.79
వాహనమిత్ర	1,547	3.93
ఆరోగ్య ఆసరా	8,197	5.89
కోవిడ్ సాయం	74,201	7.42
కల్యాణమస్తు	95	0.68
హౌసింగ్	7,659	80.51
జగనన్నతోడు	8,435	0.38
నాన్ డీబీటీ		
జగనన్నతోడు	11,221	20.89
జగనన్న గోరుముద్ద	16,572	16.42
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	5,845	10.95
జగనన్న విద్యాకానుక	17,452	12.39
ఇంటి స్థలాలు	9,864	137.83
ట్యాబ్‌ల పంపిణీ	2,339	-14.36
పీడీఎస్ రైస్	80,580	176.02
మొత్తం	1,43,873	388.86

వైఎస్సార్ పెన్షన్ కానుక,
డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ,
వైఎస్సార్ ఈబీసీ నేస్తం,
జగనన్న విద్యా దీవెన
పథకాల ద్వారా కోట్లాది రూపాయల లబ్ధి జరిగింది.

ఓటర్ల వివరాలు



నియోజవర్గంలో ప్రస్తుత ఓటర్లు: 2,42,252

పురుషులు: 1,17,606

స్త్రీలు: 1,24,631

ఇతరులు: 15



నియోజకవర్గంలో
గ్రామ సచివాలయాలు : 99
ఉద్యోగులు సంఖ్య : 874
రైతు భరోసా కేంద్రాలు : 82
ఉద్యోగులు సంఖ్య : 84

13 నామినేషన్లు తిరస్కరణ

ప్రొద్దుటూరు : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు అధికారులు నామినేషన్లను పరిశీలించారు. దాఖలైన మొత్తం 34 నామినేషన్లలో వివిధ కారణాల వల్ల 13 నామినేషన్లను తిరస్కరించినట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల అబ్జర్వర్ భానుదాస్ పాల్వే, ఈఆర్‌ఓ కౌసర్ బాను, ప్రొద్దుటూరు, రాజుపాళెం మండలాల తహసీల్దార్లు విద్యాసాగర్, విజయశ్రీ, డిప్యూటీ తహసీల్దార్లు అజయ్‌బాబు, మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

తొమ్మిది నామినేషన్లు తిరస్కరణ

జమ్మలమడుగు : జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ స్థానంలో సక్రమంగా లేని 9 నామినేషన్‌లు తిరస్కరించినట్లు రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ నెల 18 నుంచి 25 వరకు మొత్తం 33 మంది అభ్యర్థులు 46 నామినేషన్‌లను దాఖలు చేశారు. శుక్రవారం పరిశీలనలో భాగంగా 9 మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాలు సక్రమంగా లేకపోవడంతో తిరస్కరించారు. ప్రస్తుతం 24 మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాలు సక్రమంగా ఉన్నాయని రిటర్నింగ్ అధికారి పేర్కొన్నారు.

రావణబ్రహ్మపై ఊరేగిన ముక్తిరామలింగేశ్వరస్వామి

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక రామేశ్వరంలోని ముక్తిరామలింగేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఆలయంలో సైకతలింగానికి, రాజరాజేశ్వరిదేవి, చండీ మాత, ఆదిశంకరాచార్యులు ప్రతిష్టించిన శ్రీచక్రానికి ప్రత్యేక పూజలు చేసి అలంకరించారు. సాయంత్రం గంగారాజరాజేశ్వరిదేవి సమేత ముక్తిరామలింగేశ్వరస్వామి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి రావణబ్రహ్మ వాహనంపై ఆశీనులను చేసి పురవీధుల్లో భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రాజారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

అక్రమ మద్యంపై కేసులు నమోదు చేయాలి

ముద్దనూరు : ఎన్నికల సమయంలో అక్రమ మద్యం నిల్వలను గుర్తించి వాటిపై కేసులు నమోదు చేయాలని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో విజయశేఖర్ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఆయన స్థానిక స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎన్నికల సమయంలో నమోదైన కేసుల వివరాలు, రికార్డులు పరిశీలించారు. అక్రమం మద్యం నిల్వలపై నిత్యం సమాచారం సేకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సెబ్ సీఐ నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

తాళ్లమాపురంలో పోలీసుల కవాతు

ప్రొద్దుటూరు క్రైం : మండలంలోని తాళ్లమాపురంలో శుక్రవారం సాయంత్రం రూరల్ పోలీసులు కేంద్ర సాయుధ బలగాలతో కలిసి కవాతు నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలను నిర్వహించడమే పోలీసుల లక్ష్యమని రూరల్ సీఐ రమణారెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐలు చిరంజీవి, శివప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

వేసవి శిక్షణ శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

ప్రొద్దుటూరు : స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ ఆవరణలోని పుట్టపర్తి నారాయణాచార్యుల ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో ఈ నెల 29 నుంచి జూన్ 7వ తేదీ వరకు నిర్వహించే వేసవి శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారి తిరుపతమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. వేసవిలో విద్యార్థులు ఎండలో తిరగకుండా, ప్రమాదాలకు, చెడు అలవాట్లకు గురికాకుండా, సెల్ ఫోన్ల నుంచి దూరంగా ఉండేందుకు సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. బుక్ రీడింగ్, స్టోరీ రీడింగ్, స్టోరీ లిజనింగ్, స్టోరీ టెల్లింగ్, బుక్ రివ్యూ, స్పోకెన్ ఇంగ్లిషు తదితర అంశాలను ఉపాధ్యాయులు నిర్వహిస్తారని వివరించారు. ఆట విడుపుగా క్యారమ్స్, చెస్, మ్యూజికల్ చైర్స్ తదితర వాటిని నిర్వహిస్తామని తెలిపారు.

16 మంది వలంటీర్లు రాజీనామా

ఎర్రగుంట్ల : మండల పరిధి కలమల్ల గ్రామంలోని 16 మంది వలంటీర్లు తమ పదవులకు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. ఈ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ జాషువాకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిల గెలుపు కోసం స్టార్ క్యాంపెయినర్‌లుగా ఉండి ప్రజలకు మన ప్రాంతానికి చేసిన అభివృద్ధి గురించి వివరించాలనే ఉద్దేశంతో రాజీనామాలు చేసినట్లు తెలిపారు.

హత్యాయత్నం కేసు నమోదు చేయాలి

ప్రొద్దుటూరు కల్చరల్ : అమృతానగర్‌కు చెందిన స్టూడియో నిర్వాహకుడు నాగరాజుపై దాడికి పాల్పడ్డ టీడీపీ నాయకుడు, రేషన్ డీలర్ నిజాముద్దీన్, అతని కుటుంబంపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నాగరాజును వారు శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ షాపు నుంచి సరుకులు అక్రమంగా తరలిస్తున్నారని పక్కా ఆధారాలతో కలెక్టర్, తహసీల్దార్‌కు ఫిర్యాదు చేయడంతో నిజాముద్దీన్ తన కుటుంబ సభ్యులతో కలిసి బీసీ వర్గానికి చెందిన నాగరాజుపై రాళ్లతో దాడి చేసి గాయపరచి స్టూడియోలోని కంప్యూటర్‌లను ఇతర సామగ్రిని ధ్వంసం చేశారన్నారు. కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట కృష్ణయ్యయాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రతాప్, నియోజకవర్గ అధ్యక్షుడు పాణ్యం సుబ్బరాయుడు, మల్లిఖార్జున, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య తలెత్తకుండా చర్యలు

ఎర్రగుంట్ల : ఎర్రగుంట్ల పట్టణంలోని అన్ని వార్డులలో వేసవిని దృష్టిలో పెట్టుకొని నీటిని సరఫరా చేస్తున్నామని, అవసరమైన చోట ట్యాంకర్లతో కూడా నిత్యం సరఫరా చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ రామక్రిష్ణయ్య అన్నారు. పట్టణంలోని వినాయకనగర్ కాలనీ, చాపల వీధి, 2, 3 వార్డులలో నీటి సమస్య లేదన్నారు. ఇక్కడి ప్రజల అభీష్టం మేరకు పైపులైన్‌తోపాటు, ట్యాంకర్లతో కూడా నీటిని అందిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఎర్రగుంట్ల పట్టణంలో ఎక్కడ కూడా నీటి సమస్య లేదన్నారు.

ఆధ్యాత్మిక చింతన పెంచుకోవాలి

ప్రొద్దుటూరు కల్చరల్ : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన పెంపొందించుకోవాలని శివదర్శనానంద సరస్వతీమాతాజీ తెలిపారు. స్థానిక రవీంద్ర హైస్కూల్‌లో శుక్రవారం శివదర్శనానంద స్పిరిచ్చువల్ ట్రస్టును ప్రారంభించారు. కార్యక్రమంలో రవీంద్ర హైస్కూల్ వ్యవస్థాపకుడు, ట్రస్టీ పల్లేటి ప్రభాకర్ రెడ్డి, ట్రస్టీలు చెన్నా వెంకటరమణ, రామిశెట్టి చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగంపై అవగాహన

పెద్దముడియం : ఓటర్లందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎంపీడీవో లక్ష్మీ నరసింహ తెలిపారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెద్దపసుపుల, జంగాలపల్లె గ్రామాలలో ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సురేష్ రెడ్డి, చౌడేశ్వరి, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

మళ్లీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆదరించండి



జమ్మలమడుగులో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



మైలవరం మండలం వద్దిరాలలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి

జమ్మలమడుగు : పేదలు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించాలని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి కోరారు. శుక్రవారం పట్టణ పరిధి 13వ వార్డులోని గంగమ్మ దేవాలయం వద్ద నుంచి ఆయన ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. వైఎస్సార్‌సీపీ గుర్తు ఫ్యాన్‌కు ఓటు వేసి, జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, కడప ఎంపీ అభ్యర్థిగా వైఎస్ అవినాష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ, వైస్ చైర్మన్ సింగరయ్య, కిరణ్ బ్రదర్స్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత కర్తలు మద్దతు

వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం త్రైత సిద్ధాంత బోధకులు తమ వంతు సాయం చేస్తామని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి తెలిపారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శ్రీక్రోధ నామసంవత్సరం తెలుగు కేలండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు నరసింహా, నాగరాజు, వెంకటరెడ్డి, మల్లీశ్వరి, రమణ, సందీప్, శైలజ, తులసి, శ్రీను, కోఆప్షన్ సభ్యుడు లక్షుమయ్య తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత వాగ్దానాలతో మోసపోవద్దు

జమ్మలమడుగురూరల్ (మైలవరం): టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మరోసారి మోసపూరిత వాగ్దానాలతో వస్తున్నాడని, ప్రజలు నమ్మవద్దని ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మైలవరం మండలంలోని వద్దిరాల, ధన్నవాడ గ్రామాల్లో మండల వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. కడప ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డిలను 'ఫ్యాన్' గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చేరెడ్డి సావిత్రి, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ బడిగించల చంద్రమౌళి, సర్పంచ్‌లు జయశ్రీ, జగదీశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అల్లె పెద్ద చెన్నారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు మిలటరి గుర్విరెడ్డి, మండల కన్వీనర్ డి.మహేశ్వర్‌రెడ్డి, బీసీ నాయకుడు రామాంజనేయ యాదవ్, చేరెడ్డి చెన్నకేశవరెడ్డి, బడిగించల చంద్రమౌళి, వినయ్ కుమార్‌రెడ్డి మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి

ఎర్రగుంట్ల : ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టరు ఎం.సుధీర్‌రెడ్డి సతీమణి క్రాంతిప్రియారెడ్డి కోరారు. శుక్రవారం ఎర్రగుంట్ల పట్టణంలోని 11,12,13 వార్డులలో ఆ వార్డు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, కలీమున్నీసా, పెన్నారషీద్, యూసోబో, వార్డుల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

ముద్దనూరు : మండలంలోని బొందలకుంట గ్రామ పంచాయతీ పరిధిలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డిలు ఉమ్మారెడ్డిపల్లె, బొందలకుంట, బడుగువారిపల్లె గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో పార్టీ నాయకులు జెట్టి సూర్య ప్రతాప్, కుల రవికుమార్, గుర్రయ్య, అశోక్, మధుసూదన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, మునయ్య, గంగయ్య, పెద్ద గంగయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

అందరూ ఐకమత్యంగా ప్రచారం చేయాలి



సమావేశంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు, పోలింగ్ బూత్ కన్వీనర్లు (ఇన్‌సెట్) మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలో 267 పోలింగ్ బూత్‌లు ఉన్నాయని, వీటిలో 200 పోలింగ్ బూత్‌లో ప్రత్యేకంగా సర్వే చేయించడం జరిగిందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు సర్వే చేసిన 200 బూత్‌ల్లో ఏ బూత్‌లనూ టీడీపీకి మెజారిటీ వచ్చే పరిస్థితి లేదని బహిర్గతమైందని చెప్పారు. స్థానిక పద్మశాలీయ కల్యాణ మండపంలో శుక్రవారం సాయంత్రం పోలింగ్ బూత్ కన్వీనర్లకు సంబంధించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న 14 రోజుల పాటు రోజూ ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని కోరారు. రాజీనామా చేసిన వలంటీర్లు, పోలింగ్ బూత్‌కన్వీనర్లు, పార్టీ ముఖ్య నాయకులు దాదాపు ప్రతి వార్డులో 40 – 50 మంది ఉన్నారని తెలిపారు. అందరూ ఐకమత్యంగా ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, ఎంపీపీ శేఖర్ యాదవ్, జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ కల్లూరు నాగేంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డితోపాటు నియోజకవర్గంలోని కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రామాపురం ప్రజలకు అండగా ఉంటా

ఏ సమస్య వచ్చినా రామాపురం ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రాదరెడ్డి అన్నారు. మండలంలోని దొరసానిపల్లె గ్రామపంచాయతీ రామాపురం గ్రామంలో శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యేగా రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ అరవ మునివర ఈశ్వరమ్మ, ఉపసర్పంచ్ మార్తల లక్ష్మీనారాయణరెడ్డి, జెడ్పీటీసీ వైస్ చైర్‌పర్సన్ జేష్టాది శారద, వైఎస్సార్‌సీపీ నాయకుడు ప్రాప్తం యాకోబ్, కొత్తపేట జయరామిరెడ్డి, పునరుద్రారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ మేరి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి

ప్రొద్దుటూరు మండలంలోని బొజ్జవారిపల్లె, ఉప్పరపల్లె గ్రామాల్లో శుక్రవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి సోదరుడు రాచమల్లు కిరణ్‌కుమార్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమణారెడ్డి, బొజ్జవారిపల్లె, ఉప్పరపల్లె వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వస్త్ర దుకాణాల్లో ప్రచారం

ప్రొద్దుటూరు పట్టణ పరిధిలోని వస్త్రభారతి క్లాత్ మార్కెట్‌లో రాచమల్లు కిరణ్‌కుమార్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట అసోసియేషన్ అధ్యక్షుడు మేరువ పెంచలయ్య, బండారు సూరి, కౌన్సిలర్లు పిట్టా బాలాజీ, నూకా నాగేంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి లక్కిరెడ్డి పవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


చరిత్ర ఘనం..



అభివృద్ధి అమోఘం

బద్వేలు మున్సిపల్ కార్యాలయం





బద్వేలు నియోజకవర్గంలో జనాభా, ఓటర్ల వివరాలు

	పురుషులు	మహిళలు	ట్రాన్స్‌జెండర్లు	మొత్తం
జనాభా	2,00,216	1,92,260	59	3,92,535
ఓటర్లు	1,08,813	1,09,751	5	2,18,569

- జిల్లాలోనే పెద్దది బద్వేలు పెద్దచెరువు
- వైఎస్సార్ హయాంలో మున్సిపాలిటీగా ఆవిర్భావం

అట్లూరు : క్రీస్తు శకం 13వ శతాబ్దంలో బద్దెన అనే రాజు సామంతరాజుగా పరిపాలన సాగించారు. ఆయన పాలన అనంతరం బద్దెన ప్రోలుగా పిలిచేవారు. కాలక్రమేణా బద్దెన ఓలుగా, నేడు బద్వేలుగా ఏర్పడింది. తర్వాత మట్లి అనంతరాజు బద్వేలు పెద్దచెరువు నిర్మించాడు. ఇది ఉమ్మడి వైఎస్ఆర్ జిల్లాలో పెద్దది. రాష్ట్రంలో మూడవ పెద్దచెరువు. దీని ద్వారా వేలాది ఎకరాలు సాగులోకి వచ్చాయి. బ్రిటీష్ వారి పాలనలో తాలూకాగా ఆవిర్భవించింది. దివంముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 2006లో బద్వేలు మున్సిపాలిటీగా ఏర్పాటు చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత బద్వేలును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేశారు. గతంలో జనరల్‌గా ఉన్న ఈ నియోజకవర్గం.. 2009 నుంచి ఎస్సీ రిజర్వ్‌డ్‌గా కొనసాగుతోంది.

స్వరూపం

బద్వేలు మున్సిపాలిటీ, బద్వేలు రూరల్, అట్లూరు, గోపవరం, బి.కోడూరు, పోరుమామిళ్ల, కలసపాడు, కాశినాయన మండలాలతో కలసి బద్వేలు నియోజకవర్గంగా ఉంది. తూర్పున నెల్లూరు జిల్లా, పడమర మైదుకూరు నియోజకవర్గం సరిహద్దులుగా ఉన్నాయి. తూర్పు, దక్షిణం, పడమర శ్రీలంకమల్లేశ్వర అభయారణ్యం, పెనుశిల నరసింహ అభయారణ్యంతోపాటు నల్లమల అటవీ ప్రాంతం విస్తారమైన అటవీ సంపదతో విస్తరించి ఉన్నాయి.

ప్రత్యేకతలు

- బద్వేలు దగ్గర గోపవరంలో సెంచురీ ప్లైవుడ్ లిమిటెడ్ కంపెనీ సుమారు రూ.వెయ్యి కోట్లతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా భూమి పూజచేసి నిర్మాణం పూర్తై పరిశ్రమ ప్రారంభించింది.
- బద్వేలు మున్సిపాలిటీ పరిధిలో మట్లి అనంతరాజులు కట్టించిన ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవాలయం ప్రసిద్ధి చెందింది. శ్రీ చెన్నకేశవస్వామి ఆలయం వెలసింది. లంకమల్లేశ్వర అభయారణ్యంలో శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయం ఉంది.
- అవధూత కాశినాయన పేరుమీదనే మండలం ఏర్పాటైంది. 1998లో కలసపాడు మండలంలోని ఏడు గ్రామ పంచాయతీలు, బి.కోడూరు పంచాయతీలోని ఎనిమిది గ్రామ పంచాయతీలను కలిపి శ్రీఅవధూత కాశినాయన పేరుతో మండలాన్ని ఏర్పాటు చేశారు.
- కలసపాడు సగిలేరు ఒడ్డున పరిశుద్ధ పరిపేతురు పరిపాలు ఆలయం ఉంది. ఈ చర్చికి 136 ఏళ్ల చరిత్ర ఉంది.

రాజకీయ పోరు

స్వాతంత్య్రం వచ్చిన తరువాత బద్వేలు నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రత్యర్థులు

సంవత్సరం	గెలిచిన అభ్యర్థి	పార్టీ	మెజార్టీ	ప్రత్యర్థి పేరు	పార్టీ
1952	వడ్డమాను చిదానందం	(ఇండిపెండెంట్)	6,701	బి.రామిరెడ్డి	(కాంగ్రెస్)
1955	రత్నసభాపతి	(కాంగ్రెస్)	11,523	పి.రమణారెడ్డి	(ఇండిపెండెంట్)
1962	వడ్డమాను చిదానందం	(ఇండిపెండెంట్)	6,716	బి.రత్నసభాపతి	(కాంగ్రెస్)
1963	నాగిరెడ్డి సుబ్బారెడ్డి	(కాంగ్రెస్)	2,155	బి.వెంకటరమణయ్య	(ఇండిపెండెంట్)
1967	బి.వీరారెడ్డి	(కాంగ్రెస్)	10,071	పి.బాలిరెడ్డి	(ఇండిపెండెంట్)
1972	బి.వీరారెడ్డి	(కాంగ్రెస్)	4,244	శివరామకృష్ణారావు	(ఇండిపెండెంట్)
1978	శివరామకృష్ణారావు	(జనతా)	10,187	బి.వీరారెడ్డి	(కాంగ్రెస్)
1983	బి.వీరారెడ్డి	(ఇండిపెండెంట్)	4,606	శివరామకృష్ణారావు	(కాంగ్రెస్)
1985	బి.వీరారెడ్డి	(టీడీపీ)	9,266	శివరామకృష్ణారావు	(కాంగ్రెస్)
1989	శివరామకృష్ణారావు	(కాంగ్రెస్)	10,001	బి.వీరారెడ్డి	(టీడీపీ)
1994	బి.వీరారెడ్డి	(టీడీపీ)	26,996	శివరామకృష్ణారావు	(కాంగ్రెస్)
1999	బి.వీరారెడ్డి	(టీడీపీ)	9,981	శివరామకృష్ణారావు	(కాంగ్రెస్)
2001	కె.విజయమ్మ	(టీడీపీ)	19,375	శివరామకృష్ణారావు	(కాంగ్రెస్)
2004	డీసీ గోవిందరెడ్డి	(కాంగ్రెస్)	5,281	కె.విజయమ్మ	(టీడీపీ)
2009	పి.ఎం.కమలమ్మ	(కాంగ్రెస్)	36,594	ఎల్.చెన్నయ్య	(టీడీపీ)
2014	టి.జయరాములు	(వైఎస్సార్‌సీపీ)	9,502	ఎన్‌డీ విజయజ్యోతి	(టీడీపీ)
2019	డాక్టర్ వెంకటసుబ్బయ్య	(వైఎస్సార్‌సీపీ)	44,734	ఓ.రాజశేఖర్	(టీడీపీ)
2021	డాక్టర్ సుధా	(వైఎస్సార్‌సీపీ)	91,691	ఓ.రాజశేఖర్	(టీడీపీ)

బద్వేలు నియోజకవర్గంలో 2019 నుంచి 2023 చివరి వరకూ వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి వివరాలు

పథకం	లబ్ధిదారులు	లబ్ధి (రూ.కోట్లలో)
అమ్మ ఒడి	24,162	112.38
జగనన్న వసతి దీవెన	11,420	194.09
రైతు భరోసా	35,474	175.56
క్రాప్ ఇన్సూరెన్స్	10,809	45.03
సున్నావడ్డీ పంట		
రుణాలు	8,330	2.58
ఇన్‌పుట్ సబ్సిడీ	11,985	18.76
వైఎస్సార్ చేయూత	10,359	47.28
ఆసరా	32,651	118.52
సున్నావడ్డీ	47,006	23.54
కాపునేస్తం	1,436	6.07
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	4,994	3.81
హౌసింగ్ (డీబీటీ)	4,817	64.06
వైఎస్సార్ బీమా	402	6.18
వాహనమిత్ర	1,143	3.00
నేతన్న నేస్తం	546	3.40
చేదోడు	2,079	4.41
కోవిడ్ అస్సిట్	52,985	53.79

ఇతర పథకాలు	లబ్ధిదారులు	లబ్ధి (రూ.లక్షల్లో)
జగనన్నతోడు	3997	22.49
కల్యాణమస్తు	85	69.25
మొత్తం(డీబీటీ)	4082	91.74

నాన్ డీబీటీ

పథకం	లబ్ధిదారులు	లబ్ధి (రూ.కోట్లలో)
హౌస్‌సైట్స్	5,501	135.32
విద్యాకానుక	14,410	28.78
ట్యాబ్‌లు	1,700	2.24
జగనన్నతోడు రుణాలు	5,467	10.17
గోరుముద్ద	13,405	13.28
వైఎస్సార్ సంపూర్ణపోషణ	15,591	29.49
రైస్‌కార్డులు	56,557	126.07
కంటివెలుగు	331	72.30
మొత్తం నాన్ డీబీటీ	1,12,962	346.10
మొత్తం డీబీటీ-నాన్ డీబీటీ	440663	1540.39

నోట్ : వైఎస్సార్ పెన్షన్ కానుక, డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య శ్రీ, వైఎస్సార్ ఈబీసీ నేస్తం, జగనన్న విద్యాదీవెన పథకాలకు సంబంధించి కోట్లాది రూపాయల లబ్ధి చేకూరింది.

ఐదుగురి నామినేషన్లు తిరస్కరణ



నామినేషన్ల పరిశీలన చేస్తున్న రిటర్నింగ్ అధికారి చంద్రమోహన్

మైదుకూరు : మైదుకూరు అసెంబ్లీ నియోజకవర్గానికి అభ్యర్థులు వేసిన నామినేషన్లలో ఐదుగురి నామినేషన్లను అధికారులు తిరస్కరించారు. అసెంబ్లీ ఎన్నికలకు ఈ నెల 18 నుంచి నామినేషన్లు స్వీకరించగా.. 25వ తేదీ నాటికి మైదుకూరు నియోజకవర్గానికి 28 మంది 41 నామినేషన్లు వేశారు. శుక్రవారం రిటర్నింగ్ అధికారి చంద్రమోహన్ ఆధ్వర్యంలో అధికారులు రాజకీయ పార్టీల నాయకులు, ఇండిపెండెంట్ అభ్యర్థుల సమక్షంలో అభ్యర్థుల నామినేషన్లను పరిశీలించారు. ఈ పరిశీలనలో ఐదుగురు అభ్యర్థుల నామినేషన్లను తిరస్కరించారు. వీరిలో పుట్టా రవికుమార్ యాదవ్ (టీడీపీ), శెట్టిపల్లె అశోక్‌రెడ్డి (వైఎస్సార్‌సీపీ), దాసరి సాగయ్యగారి జయరాం (బీఎస్పీ), ఆకుమల్ల ప్రసాద్ (ఇండియన్ బిలీవర్స్ పార్టీ), గాలిసాహెబ్‌గారి మహబూబ్ షరీఫ్ (ఇండిపెండెంట్) నామినేషన్లను ఫారం 26, ఓటరు నమోదు రుజువులను జత చేయకపోవడంతో తిరస్కరించినట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు. మిగిలిన 23 మంది నామినేషన్లను ఆమోదించినట్లు ఆయన పేర్కొన్నారు.

రికార్డులను పరిశీలించిన ఎన్నికల అబ్జర్వర్

మైదుకూరు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఎన్నికల జనరల్ అబ్జర్వర్ భానుదాసు పాల్వే ఎన్నికలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. మైదుకూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి నామినేషన్ల దాఖలు గడువు గురువారం ముగియడంతో శుక్రవారం అభ్యర్థుల నామినేషన్లను పరిశీలించారు. నామినేషన్ల ప్రక్రియ, నామినేషన్ల పరిశీలన, తిరస్కరణకు సంబంధించి రికార్డులను ఎన్నికల జనరల్ అబ్జర్వర్ తనిఖీ చేశారు. నామినేషన్ల పరిశీలన, తిరస్కరణ గురించి రిటర్నింగ్ అధికారి చంద్రమోహన్, సహాయ రిటర్నింగ్ అధికారి తహసీల్దార్ నరేంద్రనాథ్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు.

ఉత్సాహంగా బండలాగుడు పోటీలు

చాపాడు : మండల పరిధిలోని ద్వారకానగరం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన బండలాగుడు పోటీలు ఆకట్టుకున్నాయి. గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయ విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా సేద్యపు ఎద్దులకు బండలాగుడు పోటీలు నిర్వహించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి 13 జతల ఎద్దులు పోటీల్లో పాల్గొన్నాయి. బండలాగుడు పోటీల విజేతలుగా నిలిచిన ఎద్దుల యజమానులకు మొదటి బహుమతి రూ.30,016, రెండో బహుమతి రూ.25,016, మూడో బహుమతి రూ.20,016, నాలుగో బహుమతి రూ.15,016, ఐదో బహుమతి రూ.10,016, ఆరో బహుమతి రూ.5,016 అందజేశారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సరోజమ్మ, మాజీ సర్పంచ్ హజరత్ రెడ్డి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠలో ఎమ్మెల్యే

మండల పరిధిలోని ద్వారకానగరం గ్రామంలో శుక్రవారం సీతాలక్ష్మణ, హనుమాన్ సమేత శ్రీరామచంద్ర, పెద్దమ్మతల్లి విగ్రహాల ప్రతిష్ఠా మహోత్సవంలో ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సీతారామ కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ సరోజమ్మ, మాజీ సర్పంచ్ హజరత్ రెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నిశ్చితార్థానికి హాజరైన ఎమ్మెల్యే దంపతులు

దువ్వూరు : మండలంలోని నేలటూరు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు బొంతపల్లె వెంకటసుబ్బారెడ్డి సోదరుడు పాణ్యం సుదర్శన్‌రెడ్డి కుమార్తె స్రవంతి నిశ్చితార్థం ప్రొద్దుటూరులోని వాసవి కల్యాణ మండపంలో శుక్రవారం జరిగింది. ఈ నిశ్చితార్థానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, ఆయన సతీమణి శెట్టిపల్లె ప్రభావతమ్మ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాజుపాళెం ఇన్‌చార్జి ఎంపీపీ ఎస్‌ఏ నారాయణరెడ్డి, దువ్వూరు ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

మక్కాయాత్ర విజయవంతం కావాలి

బద్వేలు అర్బన్ : పట్టణంలోని పలువురు ముస్లింలు చేపట్టిన పవిత్ర మక్కాయాత్ర విజయవంతంగా పూర్తి చేసుకుని క్షేమంగా తిరిగి రావాలని మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డి, జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ మదీన దస్తగిరి ఆకాంక్షించారు. స్థానిక సిద్దవటం రోడ్డులో మక్కాయాత్రకు బయలుదేరుతున్న వాహనాలను శుక్రవారం వారు జెండా ఊపి ప్రారంభించి అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మక్కాయాత్ర అనేది ప్రపంచంలోని ముస్లింలందరికి ఎంతో పవిత్రమైనదని, అటువంటి యాత్రకు శ్రీకారం చుట్టిన ముస్లింలకు అల్లా ఆశీస్సులు తోడుండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ ఉమర్, వైఎస్సార్‌సీపీ మైనార్టీ నేతలు నూరుల్లా, షంషీర్, మౌలాలి, కౌన్సిలర్ మహమ్మద్‌హసన్ పాల్గొన్నారు.

ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి నీరాజనం



ఇంటింటి ప్రచారంలో ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టరు సుధ



కొంగలవీడులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ



సూరేపల్లెలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి



ఖాజీపేట: ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

అట్లూరు : ఎన్నికల ప్రచారంలో కడప ఎంపీ అవినాష్‌రెడ్డికి అట్లూరు ప్రజలు నీరాజనం పలికారు. అట్లూరు క్రాస్‌రోడ్డులోని చెండువాయి, ఉప్పుటూరు, మద్దూరు, బీసీ కాలనీ, వరికుంట కాలనీ, చిట్టాయిపల్లి, రెడ్డిపల్లి, రెడ్డిపల్లి బీసీ కాలనీ, ఎస్సీకాలనీలో శుక్రవారం ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డితో పాటు ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్లూరు మండల ప్రజల అభిమానం మరువలేనిదని కొనియాడారు. అనంతరం పోతిరెడ్డి నాగసుబ్బారెడ్డి, శ్రీనివాసులురెడ్డి నూతన గృహప్రవేశానికి వెళ్లి వారితో ముచ్చటించారు.

ఎంపీ, ఎమ్మెల్యేను గెలిపించండి

బద్వేలు నియోజకవర్గం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 26 ప్రాజెక్టులకు సంబంధించి రూ.1421 కోట్లు నిధులు మంజూరు చేశారని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి తెలిపారు. నియోజకవర్గ సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రూ.2100 కోట్లు మంజూరు చేశారని గుర్తుచేశారు. ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువనాయకుడు దేవసాని ఆదిత్యారెడ్డి, నియోజకవర్గ బూతు కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరు రమణారెడ్డి, నియోజకవర్గ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు నిమ్మకాయలు సుధాకర్‌రెడ్డి, కుడా చైర్మన్ శింగసాని గురుమోహన్, పంచాయితీరాజ్ రూరల్ డెవలప్‌మెంటు ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జునరెడ్డి, హార్టికల్చర్ సెరీకల్చర్ ప్రభుత్వ సలహాదారు సంబటూరు ప్రసాదరెడ్డి, బద్వేలు మున్సిపల్‌చేర్మేన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డి, గిద్దలూరు నియోజకవర్గ పరిశీలకుడు బంగారు శీనయ్య, జిల్లా పశుగణాభి వృద్ధి సంఘం చైర్మన్ రొండా మాధవరెడ్డి, మినరల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ డైరెక్టర్ ముడమాల భాలమునిరెడ్డి, మండల కన్వీనరు ముడమాల ప్రభాకర్‌రెడ్డి, అటవీశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ రొండా మల్లికార్జునరెడ్డి, వైఎస్సార్‌సీపీ సంయుక్త కార్యదర్శి అందూరు రామకృష్ణారెడ్డి, బద్వేలు జెడ్పీటీసీ సభ్యుడు పోలిరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ మణ్యం మల్లికార్జునరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి, సర్పంచులు యల్లమ్మ, నాగం నరసారెడ్డి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు బోవిళ్ల చిన్నసూరారెడ్డి, సిద్దవటం పెంచల్‌రెడ్డి, పొన్నవోలు బ్రహ్మానందరెడ్డి, డీలర్‌కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ నాగం లక్ష్మినరసారెడ్డి, రాజారెడ్డి, లక్ష్మిరెడ్డి, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

అన్నివర్గాల అభ్యున్నతే జగనన్న ధ్యేయం

బద్వేలు అర్బన్ : అన్నివర్గాల అభ్యున్నతే జగనన్న ధ్యేయమని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొంగలవీడు పంచాయతీలోని కొంగలవీడు గ్రామంలో ప్రజాదీవెన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా అమలు చేశారని కొనియాడారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు ఏనాడు పేదల సంక్షేమాన్ని పట్టించుకోలేదని విమర్శించారు. అవినీతి రహిత సంక్షేమ పాలన కొనసాగాలంటే మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు రామసుబ్బారెడ్డి, పోలిరెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, మండల కన్వీనర్ మల్లేశ్వర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ బీరంశేఖర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, ఆయా పంచాయతీల సర్పంచ్‌లు, ఇన్‌చార్జిలు క్రిష్ణారెడ్డి, గంగిరెడ్డి, శేఖర్‌రెడ్డి, గురివిరెడ్డి, చరణ్ కుమార్‌రెడ్డి, మునిరెడ్డి, తిరుపతిరెడ్డి, రవికుమార్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, కౌన్సిలర్లు ఓబుల్‌రెడ్డి, ముంతాజ్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం

గోపవరం : పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని బ్రాహ్మణపల్లె పంచాయతీ పరిధిలోని సూరేపల్లె, వడ్డెపాలెం, దళితవాడ, ఓబుల్‌రెడ్డినగర్, అడుసువారిపల్లె గ్రామాల్లో డీసీ గోవిందరెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధ, ఎంపీ అభ్యర్థి వైఎస్అవినాష్‌రెడ్డిలకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జగనన్న పాలనలో పార్టీలకతీతంగా అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరిందన్నారు. గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేయడంతో మండల కేంద్రాలకు వెళ్లే అవసరం లేకుండా సచివాలయంలోనే సమస్యలు పరిష్కారమవుతున్నాయన్నారు. మంచి పరిపాలన అందించిన ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించి, వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బద్వేలు మున్సిపల్ వైస్ చైర్మన్ ఆర్.వి.సాయికృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ వెంకటసుబ్బారెడ్డి, సర్పంచ్ లక్ష్మిదేవి, జేసీఎస్ కన్వీనర్ పుల్లయ్య, మల్లెంకొండ చైర్మన్ గోవిందరెడ్డి, పార్టీ నాయకులు కె.రమణారెడ్డి, పి.కొండారెడ్డి, పి.వెంకటేశ్వర్‌రెడ్డి, హరికృష్ణారెడ్డి, కె.వెంకటేశ్వర్‌రెడ్డి, గుమ్మడి, శ్రీనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ఆర్థిక భరోసా

కాశినాయన : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలకు ఆర్థిక భరోసా లభించిందని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని రెడ్డికొట్టాల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి వైఎస్అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాలు పథకాల ద్వారా అన్నివర్గాలను ఆర్థికంగా జగనన్న ఆదుకున్నారని కొనియాడారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు పేదలకు ఏనాడు మంచి చేయలేదని విమర్శించారు. ఆయన మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గురమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీనివాసరెడ్డి, తిరుపతయ్య, రామసుబ్బయ్య, కొండయ్య, రమణారెడ్డి, బాలకృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వాన్ని ఆదరించండి

త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి వైఎస్అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధను ఆదరించి జగనన్న ప్రభుత్వాన్ని తిరిగి గెలిపించుకోవాలని వైఎస్సార్‌సీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్యారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని వంకమర్రి, సిద్దాయపల్లె గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందాయని తెలిపారు. మేలు చేసిన జగనన్న ప్రభుత్వాన్ని తిరిగి గెలిపించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పి.గురివిరెడ్డి, నర్సిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రమణారెడ్డి, బాలిరెడ్డి, స్థానిక వైఎస్సార్‌సీపీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు కార్యకర్తల సమావేశం

త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రచారం, వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోను ఇంటింటికి వివరించడం వంటి అంశాలపై శనివారం బద్వేలు సమీపంలోని బయనపల్లె వద్ద బొజ్జిరెడ్డి కల్యాణ మండపంలో సమావేశం నిర్వహించనున్నట్లు నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి బద్వేలు మున్సిపాలిటీ, బద్వేలు రూరల్, గోపవరం, అట్లూరు మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, బూత్ ప్రెసిడెంట్లు, కోర్ కమిటీ సభ్యులు హాజరు కావాలని, ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలు హాజరవుతాయని ఆయన తెలిపారు.

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి

పోరుమామిళ్ల : జగనన్న పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, మళ్లీ ఆయన ముఖ్యమంత్రి అయితే ప్రజలకు మరింతగా మేలు జరుగుతుందని పీఆర్ఆర్‌డీ రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కవలకుంట్ల పంచాయతీలోని వడ్డెపాలెం, దాసరిపల్లె, బుచ్చంపల్లె గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీగా అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా డాక్టర్ సుధను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట, జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ రాజశేఖర్, సర్పంచ్‌లు చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, కల్లూరి రమణారెడ్డి, మాజీ సర్పంచులు డాక్టర్ మాబు, లక్కినేని ఓబయ్య, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, ఎస్సీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాబు, పంచాయతీ నాయకులు చిలుకూరి నారాయణ, వీరయ్య, వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు, తిరుపతయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న నాగార్జునరెడ్డి, నాయకులు

ఖాజీపేట : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుందామని ఓటర్లకు ఎంపీ అవినాష్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఖాజీపేట మండలంలోని అప్పనపల్లె, రంగాపురం, మల్లాయలపల్లె, దుంపలగట్టు, తవ్వారిపల్లె, త్రిపురవరం పంచాయితీల్లో ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘురామిరెడ్డి పర్యటించారు. తొలిత అప్పనపల్లెలో ఎంపీ, ఎమ్మెల్యేకు సర్పంచ్ పట్టుపోగుల నాగేశ్వరయ్య, ఎంపీటీసీ బండి శ్రీనివాసులు, పూజల వెంకటరమణ, పట్టుపోగుల పుల్లయ్య, సుబ్బరాయుడు ఘనస్వాగతం పలికారు.

దుంపలగట్టులో ప్రత్యేక పూజలు

దుంపలగట్టు అమ్మవారి జాతర పురస్కరించుకుని ఎంపీ, ఎమ్మెల్యే అంకాళమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సర్పంచ్ రెడ్యం నాగవేణి, రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, తవ్వా సుధీర్‌కుమార్‌రెడ్డి, కేసీకెనాల్ ప్రాజక్టు కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి ఇంటికి వెళ్లారు.

మాజీ సర్పంచ్‌కు నివాళి

తవ్వారిపల్లె మాజీ సర్పంచ్ ఈశ్వర్‌రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎంపీ, ఎమ్మెల్యే, ఈశ్వర్‌రెడ్డికి నివాళి అర్పించారు.

త్రిపురవరంలో పర్యటన

త్రిపురవరం పంచాయితీలో ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్, మైదుకూరు నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లి నాగిరెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, అగ్రహారం సొసైటీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, ఎంపీపీ అబుబకర్ సిద్దిక్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు అచ్చుకట్ల కరీముల్లా, మండల కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డి, ఏపీఎస్ఆర్టీసీ కడప రీజనల్ మాజీ అధ్యక్షుడు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, కేసీకెనాల్ ప్రాజక్టు కమిటీ అధ్యక్షుడు డీఎల్ శ్రీనివాసులరెడ్డి, పూజల వెంకటరమణ, సచివాలయాల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు మున్వర్ పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠం : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే తనయుడు ఎస్.అశోక్‌రెడ్డి, జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డి, ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మేకల రత్నకుమార్‌యాదవ్ ప్రచార జోరును కొనసాగిస్తున్నారు. శుక్రవారం మండలంలోని పలుగురాళ్లపల్లె పంచాయతీలోని గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తనయుడు ఎం.శ్రీనివాసులరెడ్డి పలుగురాళ్లపల్లె సర్పంచ్, ఉపసర్పంచ్ జౌకుపల్లె దుగ్గిరెడ్డి, వాటర్‌షెడ్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, సింగల్‌విండో డైరెక్టర్ బాలిరెడ్డి, ఆలీవర్ పాల్గొన్నారు.

మైదుకూరు : ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరుతూ మైదుకూరు పట్టణంలోని 11వ వార్డులో శుక్రవారం ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్వాయిపల్లె రోడ్డు, క్రిస్టియన్ కాలనీ, ఎస్టీ కాలనీ, బ్యాంక్ వీధి, ఎల్ఐసీ వీధిలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటికి తిరిగి ఐదేళ్లలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, సంక్షేమం గురించి వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. వార్డు కౌన్సిలర్ పిల్లి ఇందిరా రమణి, ఇన్‌చార్జి పిల్లి నాగయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ మహబూబ్ షరీఫ్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కేపీ లింగన్న, కూశెట్టి రాయుడు, భరత్‌కుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్మయి, పాలూరు భారతి, నాయబ్ రసూల్, సన్నా శ్రీనురావు, వీరభద్రుడు, కరిడి రమణమూర్తి, మామిళ్లపల్లె దస్తగిరి, పఠాన్ చాంద్‌బాషా, పాశం సురేష్, జమాల్, జకరయ్య, షబ్బీర్ పాల్గొన్నారు.